www.aksharamtelugudaily.com
సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
మంగళవారం 16 జూలై 2024 పేజీలు : 4

## 'సీజనల్స్'పై అప్రమత్తంగా ఉండాలి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించిన మంత్రి పొంగులేటి



## నిరంతరాయ విద్యుత్ సరఫరాకు పటిష్ట చర్యలు



- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతం
- రత్నాపూర్ గ్రామంలో నిర్మించిన 33/11 కేవి సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి

రామగిరి (పెద్దపల్లి జిల్లా) అక్షరం న్యూస్

మన రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేసేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు రామగిరి మండలం రత్నాపురం గ్రామంలో సింగరేణి ద్వారా నిర్మించిన 33/11 కేవి విద్యుత్ ఉపక్ కేంద్రాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ, 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ 4 కోట్ల 16 లక్షల రూపాయలతో నిర్మాణం చేసుకున్నామని, దీనికి సహకరించిన జిల్లా కలెక్టర్, సింగరేణి అధికారులకు, సంబంధిత విద్యుత్ శాఖ ఎస్సీ, డీఈ, ఇతర అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. నిరంతరాయ విద్యు త్ సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క సారధ్యంలో పెరుగుతున్న డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అన్నారు. మన రాష్ట్రంలో ఉన్న ఉత్పత్తి కంటే అధిక స్థాయిలో డిమాండ్ ప్రకారం విద్యుత్ సరఫరా చేస్తున్నామని, వాతావరణం అనుకూలించకపోవ డం, సాంకే తిక సమస్యలు వల్ల అక్కడక్కడ కలిగే చిన్న చిన్న సరఫరా ఆటంకాలను కొందరు రాజకీయం చేయడం దురదృష్టకరమని అన్నారు.

2 లో

## పాల్వంచలో 800మెగావాట్ల విద్యుత్ కేంద్రం నిర్మాణం కోసం కృషి చేస్తా..

- నియోజకవర్గ అభివృద్ధి కోసం అన్ని విధాలా కృషి
- ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

2లో..



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/అక్షరం న్యూస్:** పాల్వంచ లో విద్యుత్ కేంద్రం నిర్మాణం కోసం కృషి చేస్తానని ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఎంపీ ఎన్నికల అనంతరం మొదటి సారి పాల్వంచ పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. ఈసందర్భంగా పాల్వంచ కు విచ్చేసిన ఎంపీని పాల్వంచ కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.

## రైతన్నకు రంది లేకుండా చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగులోకి ఉమ్మడిగా పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలి
- కలికోట సూరమ్మ చెరువు సందర్శనలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లా కలెక్టర్లు సందీప్ కుమార్ ఝా, సత్య ప్రసాద్‌లతో కలిసి చెరువు సందర్శన



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, (అక్షరం న్యూస్):** రైతన్నకు రంది లేకుండా చూస్తామని, సాగుకు సరిపడా నీటిని అందించి రైతన్నలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. రుద్రంగి మండల పరిధిలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న కలికోట సూరమ్మ చెరువును

మిగతా2 లో..

## హైదరాబాద్‌లో డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు..

- హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ తమ్ముడు అరెస్టు!



**శేరిలింగంపల్లి అక్షరం క్రైమ్ ప్రతినిధి:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ కలకలం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో, రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు జరిపిన జాయింట్ ఆపరేషన్లో డ్రగ్స్ మూటాను చేదించారు. సైబరాబాద్ కమిషనరేట్ మెయిన్ హాల్లో మీడియా సమావేశం నిర్వహించిన రాజేందర్ నగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. హైదరాబాద్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి.

2లో..

## భూ కబ్జా అక్రమ నిర్మాణంపై బాధితుల ఆక్రందన

- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్
- నిలుపుదలపై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు సూచన
- సిపికు సమాచారంపై హామీ

2లో



## సంత టెండర్లలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

**- సంత టెండర్లలో మునిసిపాలిటీ వారు సూచించిన ధర కంటే అధికంగా వసూలు**
**- కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపిన బీఎస్పీ**
**- వ్యాపారస్తులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్**

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ జులై.15 /అక్షరం న్యూస్:** వారాంతపు సంత టెండర్లలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి, సంత టెండర్ ను రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారాంతపు సంత టెండర్ రద్దు చేయాలనే డిమాండ్ తో సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్లకార్డులతో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్య చందన కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి జరుగుతుందని, అందుకు ఉదాహరణ వారాంతపు సంత టెండర్, దినసరి మార్కెట్ టెండర్ లో కాంట్రాక్టర్లు సిండికేట్ అయి ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా మున్సిపాలిటీకి ప్రధాన అదయంగా ఉన్న సంత టెండర్ గతంలో సుమారు రూ.51,00,000 లక్షలు పలుకగా, ఈఏడాది నిర్వహించిన టెండర్ లో కేవలం రూ.8,61,000 రూపాయలకు మాత్రమే టెండర్ దక్కించుకొని, మున్సిపాలిటీకి రూ.43,00,000 లక్షలు గండి పడే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. దినసరి మార్కెట్ దక్కించుకున్న కాంట్రాక్టర్, సంత టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ఒక్కరే కావడంతోనే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో అర్థం అవుతుందన్నారు. నియోజకవర్గంలో షాడో గా వ్యవహరిస్తున్న వ్యక్తి ఇదంతా నడిపిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి దినసరి మార్కెట్, సంత టెండర్ లో రూ.60,00,000 లక్షలకు పైగా నష్టం జరిగేలా చేశారని ధ్వజమెత్తారు. సంతలో వ్యాపారస్తులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని అదే విధంగా మునిసిపాలిటీ వారు సూచించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. టెండర్లలో జరిగిన అవినీతికి పరోక్షంగా సహకరిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, వారాంతపు సంత టెండర్ లు రద్దు చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్ కుమార్, రంజిత్, సరోజ, కళ్యాణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ పరామర్శ



**వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:** వెల్గటూర్ మండలం శాకపూర్ గ్రామానికి చెందిన కుమారి పూజిత ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సోమవారం రోజున పూజిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలేందర్ రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తపాలా ఉద్యోగులా.. కాంగ్రెస్ నాయకులా..!

**- బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 15(అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో తపాలా శాఖ ఉద్యోగులు చేసే పనిని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులకు ఇవ్వడం పట్ల మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుపేదలకు అందించే సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మండల స్థాయి అధికారులు లేదా తపాలా శాఖ ఉద్యోగులు అందిస్తారు. కానీ భీమదేవరపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి సొంత నిధుల నుండి ఇచ్చినట్లుగా లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి చెక్కులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. చెక్కులు ఇచ్చినట్లుగా, అర్హులందరికీ పెన్షన్లు, సంక్షేమ పథకాలు అందుతున్నాయో, లేదో తెలుసుకోవాలన్నారు. రాబోయే పంచాయితీ ఎలక్షన్ లో కాంగ్రెస్ నాయకులు వారి స్వలాభం కోసమే పనిచేస్తున్నారని, స్వార్థ రాజకీయాలను ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని స్పష్టం చేశారు.

# రాజన్నను దర్శించుకునే భక్తులకు శ్రావణంలో బ్రేక్ దర్శనం





**- భక్తుల కోసం అత్యాధునిక 96 వసతి గదులు.**
**- ఆగస్టు లో గుడి చెరువు బండ్ పార్క్ అందుబాటులోకి**
**- వీటీడీఏ, వేములవాడ ఆలయ అభివృద్ధిపై సమీక్షలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఆలయ ఈఓ**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జులై - 15 (అక్షరం న్యూస్):** ఈ శ్రావణ మాసంలో వేములవాడ రాజన్న ఆలయంలో బ్రేక్ దర్శనానికి ఏర్పాట్లు చేయిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటీడీఏ, వేములవాడ ఆలయ అభివృద్ధిపై వేములవాడ రాజన్న ఆలయ ఈఓ గెస్ట్ హౌస్ లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఈఓ వినోద్ రెడ్డి తో కలిసి ప్రభుత్వ విప్ సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో ఈ శ్రావణ మాసంలో బ్రేక్ దర్శనం చేసుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈఓ వెల్లడించారు. రాజన్న గుడి చెరువులో భక్తుల కోసం అత్యాధునిక వసతులతో రూ. 32 కోట్ల అంచనాలతో 96 గదులు నిర్మించనున్నామని, ఈ మేరకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. గుడి చెరువులో బండ్ అండ్ పార్క్ నిర్మాణంలో భాగంగా ఆగస్టు నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు. నటరాజ, సూర్య నమస్కారం విగ్రహాలు, అంఫీథియేటర్, ఇంటర్నల్ పాత్ వే, జోన్ వన్ ప్లాంటేషన్ పూర్తి కాగా, లాండ్ స్కేప్, గ్రానైట్ ఫ్లోరింగ్ తదితర పనులు 80 శాతం పూర్తి అయ్యాయని తెలిపారు. వీటీడీఏ పనుల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో రూ. 2 కోట్లతో మున్సిపల్ పార్క్ నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయని తెలిపారు. రూ. 30 లక్షలతో రాజన్న ఆలయం సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తీర్చిదిద్దనునామని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తెలిపారు. ఇక్కడ ఆర్డీవో రాజేశ్వర్, టూరిజం శాఖ డీఈ విద్యాసాగర్, జేఈ జీవన్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, రామేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఆర్ అండ్ బీ ఏఈ సతీష్, డీటీసీపీఓ అన్సారీ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జులై 15 (అక్షరం న్యూస్):** డీఎస్సీని వాయిదా వేసి, గ్రూప్ 2,3 పోస్టుల సంఖ్య పెంచాలని హైదరాబాదులో సచివాలయం ముట్టడికి బిఆర్ఎస్ వి మద్దతు ఇస్తూ పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగానే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పేరిట సచివాలయ ముట్టడికి వెళ్లడం జరుగుతుందని ముందస్తు సమాచారంతో సిరిసిల్ల పోలీసులు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులను వేకువజామున ముందస్తు అక్రమ అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ ముందస్తు అరెస్టులు చేయడం ఖండిస్తు న్నామని నిరుద్యోగుల సమస్యల పైన పట్టించుకోవడం మానేసి నిరుద్యోగుల పక్షాన భారత రాష్ట్ర సమితి మద్దతు ప్రకటిస్తే ఇలా అక్రమ అరెస్టులు చేయడం చాలా శోచనీయమని అన్నారు. శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తుంటే వారిని అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని వారికి మద్దతు తెలిపే వారిని కూడా ఎక్కడికక్కడ అరెస్టు చేయడం చాలా సిగ్గు చేటు అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి వెంటనే డీఎస్సీని వాయిదా వేసి మెగా డీఎస్సీ నిర్వహించాలని గ్రూప్-2,3 పోస్టులు పెంచాలని జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని మీరు చెప్పిన విధంగా మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోవాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా భారత రాష్ట్రా సమితి విద్యార్థి విభాగం తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నిరుద్యోగుల పక్షాన విద్యార్థుల పక్షాన వెన్నంటి ఉంటామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో సబ్బని హరీష్, మట్టే శ్రీనివాస్, చోటు, రోహిత్, కోడం వెంకటేష్, కోడి సాయి, రోహిత్, జయచంద్ర, వినయ్, తదితరులు ఉన్నారు.

# గార్ల ప్రభుత్వ జూనియర్ కళశాల ప్రహరి నిర్మాణం చేపట్టాలి

**- గార్ల బీసీ బాలికల వసతి గృహం కు నూతన భవనం నిర్మించాలి**
**- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్**

**మహబూబాబాద్ /గార్ల /జులై 15/అక్షరం న్యూస్:** గార్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ గోడ నిర్మిణం చేపట్టాలని, బీసీ బాలికల వసతి గృహం కి నూతన భవనం నిర్మించాలని మండల కేంద్రంలో ఎస్ఎమ్ఎచ్ వసతి గృహం ని ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో స్తానిక ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాగం లోకేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ లేకపోవడం వలన కళాశాలలోకి పశువులు, పందులు మొదలుగునవి వస్తున్నాయని అన్నారు. దీని వల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో ప్రహరీ నిర్మాణంకి నిదులు మంజూరు అయ్యాయని వాటికి టెండర్లకు పిలువకపోవడంతో, గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిదులు పక్కదారి మల్లాయని అన్నారు. నూతన తమ ప్రభుత్వం ప్రహరి నిర్మాణంకి నిదులు మంజూరు చేసీ పనులు ప్రారంబించాలని డిమాండ్ చేశారు. కళాశాలలో మౌలిక సదుపాయాలు మరియు దూర ప్రాంతాల నుండి వస్తున్న విద్యార్థులకు వసతి గృహం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఎస్ ఎమ్ హెచ్ వసతి గృహం ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గార్ల ప్రభుత్వ ఆసుపత్రి పక్కన ఉన్న బీసీ బాలికల వసతి గృహం శితిలావస్థలో ఉన్నదని, ఈ వర్షా కాలంలో విద్యార్థులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోని ఉంటునన్నారని అన్నారు. నూతన వసతి గృహం ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.



# అధ్వానంగా తల్లాడ నర్సరీ..

**- మొక్కలు పెంచడంలో అధికారుల నిర్లక్ష్యం..**
**- మొక్కలు నాటే సమయంలో కనిపించని వైనం..**

**ఖమ్మం/తల్లాడ జూలై 15 (అక్షరంన్యూస్):** తల్లాడ మేజర్ పంచాయతీ నర్సరీ అధ్వానంగా తయారయింది. జూన్ లో మొక్కలతో కళకళ డాల్సిన నర్సరీ మొక్కలు లేక మోడులతో వెలవెల పోతుంది. జులైలో వనం మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే సమయం ఆసన్నమైనప్పటికీ అధికారులు మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇప్పటివరకు మండల కేంద్రమైన తల్లాడలోనే మొక్కలు నాటే పరిస్థితి లేదు. అసలు నర్సరీని అధికారులు పట్టించుకున్న పాపాన పోవటం లేదు. వర్షపు నీరు వస్తే చుట్టుపక్కల నీరు చేరి చెత్తాచెదారాలతో దుర్గంధం వెదజల్లుతుంది. నర్సరీలో పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. వన మహోత్సవంలో భాగంగా ఇటీవల సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి తల్లాడ పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఆ మొక్కలు కూడా తల్లాడ నర్సరీ నుండి కాకుండా ఎక్కడివో అప్పటికప్పుడు తీసుకొచ్చి వేసినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. నర్సరీలో ఎండ, కోతులు రక్షణకు షెడ్డు చుట్టూ క్లాత్ ఏర్పాటు చేయాల్సి ఉండగా అవి అసంపూర్తిగా వదిలేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రారంభించారు.

అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గంలో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మట్టా రాగమయి చేతులమీదుగా సత్తుపల్లిలో వనమహోత్సవాన్ని నిర్వహించారు.



జిల్లాలో మంత్రుల పర్యవేక్షణలో ఊరూరా మొక్కలు నాటించాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.



మంత్రులు సత్తుపల్లి నియోజకవర్గంలో నాటినప్పటికీ ఆ నియోజకవర్గంలో ఉన్న తల్లాడ మండలంలో మొక్కలు నాటడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారు. గతంలో ఈ నెలలో మొక్కలను ట్రాక్టర్ పై తీసుకువచ్చి ఒక్కో మనిషికి నాలుగు మొక్కలు చొప్పున పంపిణీ చేసిన అధికారులు ప్రస్తుతం ఉన్నప్పటికీ కూడా వారు ఏడాది మొక్కలు పెంచడంతోపాటు పంపిణీ చేయటంలో పూర్తిగా విఫలమయ్యారు. ఇకనైనా తీరు మార్చుకొని అధికారులు పనిచేయాలని, నేను పక్షంలో ఉన్నతాధికారులు ఈ మండలాధికారులపై చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# రైతు రుణమాఫీలో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి

**- రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**
**- పట్టాదార్ పాస్ పుస్తకం స్థానంలో పహనీలపై రుణాలు తీసుకుని రైతులకు వర్తింపజేయాలి..**
**- 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రుణమాఫీ చేయాలి...**
**- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**ఖమ్మం/ వైరా జూలై 15 (అక్షరంన్యూస్) మధిర:** రైతు రుణమాఫీ లో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదని రైతు కుటుంబం గుర్తింపు కి ఆహార భద్రత కార్డు క్రైటీరియాగా తీసుకోవటం సరైంది కాదని వెంటనే నిబంధన తొలగించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.

సోమవారం మధిర లో జరిగిన రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీ కి అర్హత కోల్పోతారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఈ పది సంవత్సరాలలో వివాహం అయ్యి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాసుపుస్తకాలు కంటే ముందు చేతి రాత పహణినకల, మీ పహణి ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశం ఉందని రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నా రైతు కుటుంబాల వారసులకి ధరణి పాస్ పుస్తకాలు మంజూరు కాక పెండింగ్లో ఉన్నాయని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేదని అన్నారు ,2014 సంవత్సరం నుంచి కేసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలు చేసిన రుణమాఫీ కాకుండా రైతులు ఇంకా ఉన్నారు అని ఆ రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలి అని డిమాండ్ చేశారు ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరూ రుణమాఫీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు పాపినేని రామ నర్సయ్య, మందా సైదులు జిల్లా కమిటీ నాయకులు ఎస్ కె మీరా,మద్దినేని బసవయ్య, ఓట్ల శంకర్రావు దీవ్వీల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పవర్లూమ్ పరిశ్రమలను కుటీర పరిశ్రమలగా మార్చాలి

**-సెస్ ఎండికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న సిరిసిల్ల పాలిస్టర్, కాటన్ పవర్ లూమ్స్ ఆసాముల సంక్షేమ సంఘం నాయకులు**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ జూలై 15 (అక్షరం న్యూస్):** పవర్లూమ్ పరిశ్రమలను కుటీర పరిశ్రమలుగా మార్చాలని సిరిసిల్ల పాలిస్టర్ మరియు కాటన్ పవర్ లూమ్స్ ఆసాముల సంక్షేమ సంఘం అధ్యక్షులు దాసరి వెంకటేశం ప్రధాన కార్యదర్శి వెంగళ అశోక్ సిరిసిల్ల సెస్ ఎండికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశం అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చిన్న పరిశ్రమ అని కుటీర పరిశ్రమలుగా మార్చి సబ్సిడీ ఇచ్చిందని అన్నారు. ఇట్టి సబ్సిడీ మీరు గుర్తించి 10 హెచ్ పి వరకు సబ్సిడీ ఇస్తామని మిగతా హెచ్ పి వాపసు ఇస్తే సబ్సిడీ ని కొనసాగిస్తామని అన్నారని అన్నారు. పాత బిల్లులో మూడు నెలలు తీసివేసి యధావిధిగా బిల్లు కట్టించుకుని మిగతా మీటర్లు రిటన్ ఇస్తామని ఆసాములు ఒప్పుకున్నారని మీటర్లు వాపస్ ఇచ్చే వాళ్లకు యధావిధిగా కరెంటు సప్లై చేయగలరని వినతి పత్రంలో పేర్కొన్నారు.

## కొత్తకొండ ఆలయ భూములను సర్వే చేయండి

**- కలెక్టర్‌కు చాడ వెంకటరెడ్డి వినతి**


COMMUNIST PARTY OF INDIA
CENTRAL OFFICE
Ajoy Bhavan, 15 Com. Indrajit Gupta Marg, New Delhi - 110 002.
Chada Venkata Reddy
Ex. MLA
CPI National Executive Member

**హనుమకొండ/భీమదేవరపల్లి/ జూలై 15(అక్షరం న్యూస్):** ఉత్తర తెలంగాణలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ వీరభద్రస్వామి ఆలయ భూములను సర్వే చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హనుమకొండ జిల్లా కలెక్టరు కు లేఖ రాసారు. సోమవారం లేఖలో పేర్కొన్న వివరాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. పురాతన శ్రీ వీరభద్రస్వామి దేవాలయానికి దాతలు భూములను దాన పూర్వకంగా సాదా బైనామా ద్వారా రాసి ఇచ్చారని పేర్కొన్నారు. ఆలయానికి అప్పగించిన భూములు అన్యాక్రాంతమవుతున్నాయని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో దేవుని భూములను సర్వేచేసి హద్దులు నిర్ణయించాలని కోరారు. దేవాదాయ, రెవెన్యూ శాఖ ఉన్నత స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో భూములు పరిశీలించి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఆలయ ఈఓ తెలిపిన వివరాలు, ఇచ్చిన సర్వే నంబర్లను కలెక్టరుకు అందజేయడం జరిగిందన్నారు.

## రాజమ్మ చిత్రపటానికి టిపిసిసి కార్యదర్శి నివాళులు



**ఖమ్మం/వైరా జూలై 15 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పనితి శీను, పనితి వెంకటేశ్వర్లు మాతృమూర్తి పనితి రాజమ్మ మొదటి సంవత్సరికం సందర్భంగా వారు నివాసం నందు పనికి రాజమ్మ చిత్రపటానికి టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, పోటు మధు, కట్ల సాయి, ఇండ్ల నాగబాబు తదితరులు ఉన్నారు.